# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 2. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 3. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 4. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 5. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 7. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 8. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 9. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 10. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 11. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 12. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 14. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 16. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 17. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | ఔనా...! *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 20. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 21. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 22. | ఐసిసియు *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 24. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 25. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 26. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 28. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | కథావాహిని - 2010 | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | తెలుగు కవుల అపరాధాలు | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 34. | ఒకే ఒక్క మిథునం *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 600-00 | రు. 500-00 |
| 35. | కథావాహిని - 2012 | 22 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 36. | కుజుడి కోసం *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | అగ్రహారం కథలు | వేదుల సుభద్ర | . . . | రు. 200-00 | రు. 180-00 |
| 38. | మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు | కవన శర్మ | . . . | రు. 70-00 | రు. 60-00 |
| 39. | హంతకత్రయం *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 40. | రామకాండం *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 41. | అజ్ఞాత శత్రువు *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 42. | తోడు *(మూడు నవలలు)* | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 43. | కథావాహిని - 2013 | 23 మంది రచయితలు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 44. | శత్రుదేవోభవ | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 45. | బీనాదేవీయం | బీనాదేవి | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 46. | డిటెక్టివ్ వెంకన్న కథలు | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | డిటెక్టివ్ వెంకన్న పరిశోధనలు | వసుంధర | . . . | రు. 200-00 | రు. 180-00 |
| 48. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 240-00 | రు. 220-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు *రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా* జతచేసి ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of '**VAHINI BOOKS**' payable at 'HYDERABAD'

వాహిని బుక్స్

సంపుటి : 15
సంచిక : 7
అక్టోబరు : 2015

# రచన
ఇంటింటిపత్రిక

281

పేజీలు : 100
వెల :
` 30/-

ముఖచిత్రం :: వనకన్య :: చిత్రకారుడు : బాపు

చిరునామా : 1-9-286/2/ P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

**సంపాదకీయం..... 5**

'శుభ స్మరణీయం'

పేజీలు : 2 ; 81 – 99

## సీరియల్ రచనలు

మరో పుష్కరమ్
– బి.వి.ఎస్. రామారావు 11
అంకుశం – వి. రామలక్ష్మి 69

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత –
కరుణాకర్ రేఖాచిత్రం 7
పజిలింగ్ పజిల్ – 281
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం
– వసుంధర 42

## కథలు

వామ్మో!... ఫేస్ బుక్
– యస్. లక్ష్మీనారాయణ 17
వాళ్లు నా మునిమనవలు
– పి.యస్. నారాయణ 20
వీపెవరు రుద్దుతారు – ఎలక్ట్రాన్ 30
ఆన్‌లైన్‌లో పెళ్లి...చూసివద్దాం రండి!
– మీనాక్షి శ్రీనివాస్ 35
అమ్మ కావాలి – శారద కాశీవఝ్ఝుల 38
సంస్మరణ – భైరవభట్ల విజయాదిత్య 48
సరళరేఖ – చంద్రమౌళి కళ్యాణ చక్రవర్తి 30
కథాపీఠం కథ ... శ్యమంతా... ఎక్కడున్నావు?
– వివిన మూర్తి 58
కథాపీఠం కథ ... పోస్ట్‌పోన్ ప్రేమ
– 'బాలి' 64
అనగనగా ఒక మంచి కథ ...
అస్పృశ్య నయనాలు – వసుంధర 81

**వచ్చే సంచికలో కథకులు ..........**

**టి. సంపత్‌కుమార్ : శారద తదితరులు**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**'రచన' కార్యాలయం**
**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500
✪ ✪ ✪
*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

*The Only Magazine Administered by Writers*

# బాపు ఉత్తర రచన

## నవరత్నమాలిక

2014 అక్టోబరు-నవంబరు నుంచి 2015 ఆగస్టు వరకూ 'రచన' తొమ్మిది సంచికలను "బాపు ఉత్తర రచన" స్పెషల్‌గా వెలువరించడం జరిగింది.

✪ ✪ ✪

ఇలా ప్రారంభమైన గత సంచికలోని ప్రకటన చూసిన కొందరు రచనాభిమానులు 'నవరత్నమాలిక' అన్నది పుస్తకరూపంలో వచ్చిన బాపు ఉత్తరాలని పొరబాటు పడడం జరిగింది. అలా పుస్తక రూపంలో రావడానికి ఇంకా చాలా చాలా సమయ ముందని మనవి! ఆ ప్రయత్నం జరిగినప్పుడు తప్పక తెలియజేయగలం.

మామూలుగా పాత 'రచన' సంచికలను, ప్రతీ ఏడాదీ, జనవరి నుండి డిసెంబరు వరకు సెట్‌లుగా చేసి అందించడం జరుగుతోంది. అయితే చాలామంది బాపు అభిమానులు కోరిన మీదట నవంబరు, 2014 నుండి ఆగస్టు, 2015 వరకూ వెలువడిన తొమ్మిది సంచికలనూ కలిపి ఒక సెట్‌గా అందిస్తున్నాము. ఈ సెట్ బంధువులకు, మిత్రులకు బహుమతిగా ఇవ్వడానికి భేషుగ్గా ఉందన్నది విన్నప్పుడు ఆనందం కలిగిన మాట వాస్తవం!

ఈ సెట్‌కు మిత్రులు శ్రీ శ్రీరమణగారు 'నవరత్నమాలిక' అని సముచితమైన పేరు పెట్టారు. అదీ సంగతి!

**281**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

## రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...
## "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచన'ను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వాతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

- **Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

281 (అక్టోబరు, 2015) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!

విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.

ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...

– సంపాదకుడు

# కిరణ్ ప్రభ చిటారుకొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి) సౌజన్యంతో

శ్రీశేఖర్

రేఖాచిత్రం



## మావూళ్ళో నా మనసు...

ఉన్నట్టుండి... మనసు...
ఊరి చివర పచ్చికబయళ్ళలోకి పరిగిడుతుంది,
పంటకాలువ గట్టు మీద, జొన్నపూల మధ్యన
వాలుతుంది,
బల్లకట్టుమీదుగా కనిపించే కాలువ వంపులో సేద
దీరుతుంది,
లంకల్లో విరగ్గాసిన సీమ చింతకాయలకై ఉరకలు
వేస్తుంది,
ఇసుకలో పాతేసిన దోసకాయలకై ఆరాటపడుతుంది,
సంక్రాంతి సంతలో చూసిన కోడిపందాలు గుర్తొచ్చి
బాధతో మూలుగుతుంది
ఉగాది రోజున కోసిన వేపపువ్వు చేదు కోసం
బెంగపడుతుంది,
దీపావళికి విరజిమ్మిన పూలపొట్లాల మెరుపుల్లో
కేరింతలు కొడుతుంది..!
నాకూ మావూరికీ మధ్య ఖండాంతరాల దూరం...!
నా మనసుకీ మా వూరి జ్ఞాపకాలకీ నిరంతర
సాన్నిహిత్యం..!!

*(మే 2002)*



# వీపెవరు రుద్దుతారు?

**కూ**ర్మాపురంలో అదో పెద్ద మండువా లోగిలి.

చుట్టూతా కావల్సినంత ఆవరణ. నిమ్మ, దబ్బ, నారింజ చెట్లు. నాలుగు కొబ్బరి చెట్లు, ఓ పెద్ద మావిడి చెట్టు. ఓ ఆరడజను అరటి చెట్లు. ఓ వార మడిలో కూరగాయల మొక్కలు. ముందు ఆవరణలో ఓ మూలగా జాజి పందిరి. పక్కనే చామంతి, గులాబీల మొక్కలు. వెనక ఆవరణలో మధ్యగా ఓ తులసి కోట. పక్కనే గిలక బావి. పక్కనే రెండు స్నానాల గదులు. ఆవరణకి వెనకభాగంలో ఓ మూలగా శరీర శోధనకి మరుగు స్థలం. ఎండా, వానలకి అడ్డంకి లేకుండా యింటి మధ్యస్థంగా పెద్ద మండువా. చుట్టూ వరండా. పెరటివైపు వరండాకి ఆనుకొని వంటగది, భోజన శాల. చద్దన్నాల గది. అపరాల గది. పెద్ద బానల నిండా వెలిబూడిదతో కలిపి నిలవచేసిన కందులూ, మినుములూ, పెసలూ, శెనగలూ. వేరే బానలో చింతపండు. వంటింటి పక్కగదిలో ఓ చిన్న అటక. దానిమీద ఊరగాయల జాడీలు.

మండువాకి రెండు పక్కలా మొత్తం పది గదులు. ముందు భాగంలో ఓ రెండు గదులూ, ఓ పెద్దగదీ. చూరు దిగిన ఎత్తు అరుగులు. అరుగుల మధ్యగా పావటీలు. నగిషీలు చెక్కిన మద్దిచక్ర సింహద్వారం. ఒక్కమాటలో చెప్పాలంటే అన్ని అనువులూ ఉన్న యిల్లు.

యింటికి అచ్చుతెలుగు పదాలూ, తత్సమ పదాలూ చాలానే ఉన్నాయి. అంగ్లంలో హౌస్‌కీ, హోమ్‌కీ అర్థం ఒకటే అయినా భావార్థం కాస్త వేరుగా ఉంటుంది. హోమ్ అనే పదానికి వాస్తవమైన అర్థం చేకూర్చేది ఆ యింట్లోని మనుషులు. గృహమేకదా స్వర్గసీమ అనే భావనకి యింటి కొలతలూ, విశాలమైన ఆవరణా, చెట్లూ, మొక్కలూ యిత్యాది కొన్ని ముఖ్యాంశాలే అయినా, ఆ యింటనున్న మనుషుల సామరస్య భావం గృహ నిర్వచనానికి న్యాయం చేకూరుస్తుంది. ఆవరణలేని యిళ్లూ, భవన సముదాయాల్లోని గూళ్లూ ఎంత అందంగా ఉన్నా అవి గృహాలనిపించుకోవు. ఫ్లాట్లకి తెలుగు పదం తెలియక గూళ్లు అని అనాల్సి వస్తోంది. శరీర శోధనాలయాలు, స్నానాల గదులు ఏకీకృతమై యింటి నాలుగ్గోడలమధ్యకీ వచ్చేయడంతో కొత్త సంస్కృతి ప్రారంభమైంది. ఆంగ్లేయులు ఈ విషయంలో భారతదేశానికి మహోపకారమే చేశారనుకోవాలి.

కథాకాలం నాటికి ఆ యింటి పెద్దలు మాధవరావు, నాగభూషణం. యిద్దరూ వ్యవసాయదారులే! మాధవరావు భార్య లక్ష్మమ్మ. నాగభూషణం భార్య పేరు గౌరమ్మ. పెద్దాయనకి ముగ్గురు కొడుకులూ, యిద్దరు కూతుళ్లూ. రెండో ఆయనకి నలుగురు కొడుకులూ, ఒక కూతురూ.

యింటి పెద్దలిద్దరూ ముందు రెండు గదుల్లోనూ ఉంటే మిగిలిన వారందరూ ఎదిగిన తర్వాత ఆ పది గదుల్లోనూ సర్దుకొన్నారు. ఆడపిల్లలకి పెళ్లిళ్లు కాగానే వారు అత్తారింటికి దారి తీశారు. అప్పటికి ఆ వంశంలోని ఏడుగురు మగ సంతానానికీ పుట్టిన వంశాంకురాలు, ఆడపిల్లలూ ఖాళీ చేసిన ఆ మూడు గదుల్లోనూ, యిద్దరు నాయనమ్మల గదుల్లోనూ సర్దుకొనేవారు. మండువా చుట్టూ ఉన్న వరండాల్లో నవారు మంచాలో, మడత మంచాలో, చాపలో వేసుకొని పిన్నమ్మలూ, పెద్దమ్మలూ, నాయనమ్మలూ చెప్పే కథల్ని వింటూ, దోమకాట్లకి అలవాటుపడిపోయి పడుకొనేవారు. పిల్లలు పడుకొన్నతర్వాత ఆడంగులందరూ తమతమ గదుల్లోకి దూరేవారు. ఆ పిల్లల్లో తాతల పేరిట ముగ్గురు మాధవరావులు, నలుగురు నాగభూషణాలు. యిద్దరు లక్ష్మమ్మలు, ఒక గౌరమ్మ. వీరుకాక రాఘవ, సత్యానందం, వెంకట్రావు, మల్లికార్జున, రవీంద్ర – యిత్యాది మనవలూ, నాగవల్లీ, రంగనాయకీ, శ్యామలాంబా, వర్ధనమ్మా – యిత్యాది ఆడపిల్లలూ – మొత్తం ముప్ఫైఅయిదుమంది కుటుంబ సభ్యులు. వీరుకాకుండా ప్రతిదినమూ ఎవరెవరో బంధువుల రాకపోకలు. యిద్దరు ఆడ పనిమనుషులు, యిద్దరు మగ పనిమనుషులు.

అప్పటి కొలమానాల ప్రకారం పది శేర్ల బియ్యం కట్టెల పొయ్యి మీద వార్చేవారు. పనిమనుషులు కూడా మిగిలిన పదార్థాలు యిళ్లకు తీసుకుపోయేవారు. పిల్లలకి స్కూలుకి పోయేముందు చద్దన్నాలే ఉపవాస భంగాలు.

తెలుగు కుటుంబాలు కదా? పెద్దలూ, పిన్నలూ అందరూ పంజాబీల్లా కాకుండా పాలకి దూరం. కాఫీగత ప్రాణులు. కాఫీలు కుంపట్ల మీద కాచేవారు. వంతులుగా పిల్లలు విసినకర్రతో కుంపట్లు విసిరేవారు. పెద్దవాళ్లకీ ఫలహారాలుం

దేవికావు. పదింటికల్లా, లేదా ఉద్యోగాలు చేసేవారికి పదింటికి ముందే భోజనాలు.

కాలంతో కొద్దిపాటి మార్పులు వచ్చాయి. నిద్దట్లో కూడా చేతుల్లో విసినకర్రలు ఆడే రోజులు పోయి టేబుల్ ఫాన్లొచ్చాయి. సీలింగ్ ఫాన్లు వచ్చినా తాటిదూలాలకి వేలాడదీయడానికి భయపడి చాలాకాలం వాటికి దూరంగా ఉండిపోయారు. తర్వాత ఆ గోడ నుంచి ఈ గోడ వరకూ రెండంగుళాల యినప గొట్టాన్నమర్చి గదికో ఫాన్ బిగించారు. గాలి సుఖం మరగడంతో ఒక్క క్షణం కరెంటు ఆగినా పసిపాపల రోదనలూ, పెద్దవాళ్ల ఉస్సురస్సులూ మండువాలోగిల్లో ప్రతిధ్వనించేవి. మరుగు స్థలంలో నాలుగు సెప్టిక్ సదుపాయాలొచ్చాయి. కట్టెల పొయ్యిలు పోయి గ్యాస్ సిలెండర్లు వాడకం మొదలైన తర్వాత ఆడంగులు కాస్త శ్వాస తీసుకొంటే, పొయ్యి వంటకున్న రుచి గ్యాస్ వంటకి లేదని మగమహారాజులు ముందస్తుగా కాస్త గుణిసినా, అలవాటు పడిపోయారు. మరీ నసిగితే మంచాల దగ్గర నిరసన వ్యక్తమౌతుందన్న భయం. ఎంత పాతకాలం మనుషులైనా, వయసు తరుముకొస్తున్నా కాంతాదాసులే కదా! చతుర్విధ పురుషార్థాలలో ధర్మార్థకామాలలో పూర్వీకులేమీ తక్కువ కాదు. మోక్షమార్గం సన్యాసానికి ముందు మెట్టయిన వానప్రస్థమనే అంశానికి కూడా వయోపరిమితి పెరిగిపోయింది.

పెద్దాయన మాధవరావుగారూ, పెద్ద మాధవ, చిన్న మాధవ, బుల్లి మాధవ అని మొత్తం నలుగురు మాధవరావులకీ విశేషణ పూర్వపదాలు – అంటే గుర్తింపు పదాలు తగిలించాల్సి వచ్చింది. బయటివాళ్లచ్చి మాధవరావు కావాలంటే ఏ మాధవరావు అని తిరిగి అడిగించుకోకుండా ఉండేందుకు వాళ్ల వాళ్ల స్నేహితులకీ ఈ పేర్లు అలవాటైపోయాయి. యిలాగే మిగిలిన అందరి ఆడా, మగా పేర్లకీ అంటింపులు జరిగాయి.

గర్భచెరలో ఉన్నప్పుడు ఏం కష్టాలనుభవించాడోకాని భూమ్మీద పడ్డప్పుడు 'కేర్'మంటూ ఏడిచాడు బుల్లి మాధవ అంటే పెద్ద మాధవరావురావుగారి మూడో కొడుకు మొదటి కొడుకన్నమాట.

అయితే ఆ ఏడుపు గర్భచెర నుంచి బయట పడ్డందుకు ఆనందంతోనా, లేక ఈ భూమ్మీద పడ్డందుకు దుఃఖంతోనా అంటే చెప్పడం కష్టం. యిటు నాయనమ్మా, అటు అమ్మమ్మా కాళ్ల మీద బోర్లా పడుకోబెట్టి, నువ్వుల నూనె రాసి, ఖచ్చూరాలు కలిపిన పెసర పిండితో నలుగుపెట్టి గోరువెచ్చటి నీటితో స్నానం చేయించినప్పుడు, ఆ నలుగుడు బాధ భరించలేక ఏడ్చే బుల్లి మాధవ తర్వాత అయిదారు గంటలు హాయిగా నిద్రపోయేవాడు. అయిదారేళ్లు వచ్చేసరికి అటు అమ్మమ్మగారింట్లోనూ, యిటు తమింట్లోనూ ఆదివారం తలంట్లంటే బుల్లి మాధవకి యమయాతనగానూ, మహా కష్టంగానూ ఉండేది. కాస్త సిగ్గనేది అవగాహనలోకి రావడం మూలానా, వాళ్లు గుడ్డలిప్పేసి ఈ తలంట్లూ, స్నానాలూ చేయించడం మూలానా మహ యిబ్బందిగా ఉండేది.

ఓసారి పక్కింటి పార్వతి అని తనీడే గల పిల్ల తన్నోసారి నూతిపడిలో ఈ అభ్యంగన స్నాన కార్యక్రమంలో చూసి కిసుక్కున నవ్వింది. అప్పుడు చచ్చేటంత సిగ్గుతో ముడుచుకుపోయాడు. అప్పట్నుంచీ పెద్దవాళ్ల అభీష్టానికి విరుద్ధంగా ముందు గోచీతో, తర్వాత చెడ్డీతో స్నానం చెయ్యడం మొదలు పెట్టాడు.

నట్టింట్లో టీవీలూ, సినిమాలూ పిన్నవయసులోనే మాధవకి స్త్రీపురుషుల మధ్య ఏదో తతంగం జరుగుతుందనీ, అమ్మా, నాన్నలందుకు తార్కాణమనీ సూచనప్రాయంగా పాఠాలు చెప్పేశాయి.

అప్పట్నుంచీ మాధవకి తెలిసీ తెలియని కష్టాలు ప్రారంభమైయ్యాయి. ఏదో పదో తరగతి వరకూ చదువు సవ్యంగా సాగిపోయినా... పొరుగు నగరం జూనియర్ కాలేజీలో అడుగు పెట్టేసరికి వయసు విజృంభించి మనసు తొందర చేయసాగింది. యిటు చూస్తే తల్లిదండ్రులు తను వ్యవసాయదారుడు కాకుండా ఏ డాక్టరో, యింజనీరో అవ్వాలని పెద్దగా ఆశలు పెంచేసుకొన్నారు. దాంతో చదువు మీద చచ్చేటంత శ్రద్ధ వహించాల్సి వచ్చేది. అర్థమైనా, కాకపోయినా రట్టాలూ, బట్టీలూ అలవాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిపోయింది. 'ఈ రోజు కాస్త కష్టపడి చదువు గట్టెక్కించేస్తే, రేపు మీ జీవితం పూలబాటే!' అంటూ యిటు పెద్దలూ, అటు కాలేజీ గురువులూ అడగని సలహాలని పుష్కలంగా గుప్పించేశేవారు. అయితే పుస్తకం తెరవగానే పేజీల్లో, పంక్తుల్లో, అక్షరాల్లో ఆ నాటి వెండితెర సితారలూ, టీవీల్లోని సుందరాంగినులూ, కళ్లెదుట కదలాడే క్లాస్‌మేట్లూ దర్శనమిస్తూ చదువంటే ఓ ప్రత్యక్ష నరకంగా మార్చేసేవి.

(మిగతా భాగం పత్రికలో చదవండి)



బాపిస్టుల కోసం

బాపిస్టుల సహకారంతో

బాపిస్టు తయారించిన




# తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక

2014 అక్టోబరు-నవంబరు నుంచి 2015 ఆగస్టు వరకూ 'రచన' తొమ్మిది సంచికలను "బాపు ఉత్తర రచన" స్పెషల్‌గా వెలువరించడం జరిగింది.

ఈ ప్రత్యేక రచనలలో...

- అభిమానులకు, ఆత్మీయులకు బాపు రాసిన నవరసభరితమైన ఉత్తరాలున్నాయి.
- ఇంతవరకు ఎక్కడా కనిపించని బాపు రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలు కనిపిస్తాయి.
- అలనాటి మన బాపుని రమణీయంగా స్మరింపచేసే కబుర్లూ ఉన్నాయి.

ఈ సెట్ మీ లైబ్రరీలో ఉంటే బాపురమణ కొంచంగా మీతో ఉన్నట్టే!

ఇవి బాపు ఇస్టుల సహకారంతో తయారైన విశిష్ట సంచికలు!

ఈ నవరత్నమాలిక మొత్తం వెరసి 1388 పుటలు.

ఈ తొమ్మిది 'రచన' సంచికల నవరత్నమాలిక కావల్సిన వారు ` 550/- పంపితే రిజిష్టరు పోస్టులో పంపుతాం.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of **"RACHANA"** payable at "Hyderabad" and sent to : 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

# వచ్చే సంచికలో ప్రారంభం!

## సరికొత్త సీరియల్ నవల

## రాణీగారి కూతురు

# అనూహ్య పెళ్లి

## రచన : సలీమ్


**చందాదారులు కండి!**

**కొంత సొమ్ము ఆదా చెయ్యండి!**

విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7

స్వదేశీ చందా వివరాలు :

24 సంచికలకు :: రు. 700 మాత్రమే!
(రు. 20 ఆదా!)

36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!
(రు. 30 ఆదా!)

48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!
(రు. 40 ఆదా!)

60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!
(రు. 50 ఆదా!)

100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!
(రు. 200 ఆదా!)

జీవిత చందా : రు. 7000 మాత్రమే!

విదేశీ చందా వివరాలు :

సర్ఫేస్ మెయిల్ ద్వారా

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 400

ఎయిర్ మెయిల్ ద్వారా

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

**చందా కూపను**

(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు : ....................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :
.....................................................................

....................................................................................

....................................................................................

....................................................................................

Sub. Code No.

Amount ` ...................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ` **50/-** (for amounts upto ` 1000/-) and ` **.65/-** (for amounts above ` 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

281

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : ....................................................................

ప్రచురణకర్తల అభీష్టంమేరకు
నవలారూపం సంతరించుకున్న కథ!

అనగనగా ఒక మంచికథ....



# అస్పృశ్యనయనాలు

వసుంధర

**ఈ** ప్రపంచంలో నేను మనస్ఫూర్తిగా కేవలం రెండంటే రెండింటినే ప్రేమిస్తాను. సాధారణంగా ఎవరైనా తమకు అందుబాటులో లేనివే ప్రేమిస్తారంటారు. అందెంతవరకూ నిజమో నాకు తెలియదుకానీ – నా ప్రేమకు నోచుకున్న రెండింటిలో ఒకటి మాత్రం నాకాట్టే అందుబాటులో లేదని చెప్పవచ్చు. అదే డబ్బు!

నా అదృష్టం కొద్దీ నేను పొరుగూర్లో ఉండి చదువుతున్నాను కానీ లేకపోతే డబ్బు లేనందుకు సిగ్గుతో సగం చచ్చి ఉండేదాన్ని.

నేను మామూలు చీర కట్టినా గొప్పవాళ్ల అమ్మాయిలాగే కనబడతాను. అది నా శరీరపు ఒంపుసొంపుల అమరిక లోనూ, నా ముఖ సౌందర్యంలోనూ ఉంది.

మా ఊళ్లో కాలేజీ లేదు. చదువుకున్న అమ్మాయంటే కట్నం తగ్గుతుంది కాబట్టి, నన్ను చదివించాలని నాన్నగారి ఉద్దేశ్యం.

పొరుగూర్లో కాలేజీ ఉంది. బాగా డబ్బున్న అత్తయ్య




ఉంది. ఆమె దగ్గర అంతులేని అభిమానం కూడా ఉంది. ఇవన్నీ చేరి నాకు కాలేజీయోగంతో పాటు రాజయోగం కూడా పట్టించాయి.

అత్తయ్యకు ఆడపిల్లలు లేరు.

ముగ్గురు మగపిల్లలున్నారు.

అందరికంటే పెద్దవాడు నా కంటే మూడేళ్లు చిన్న.

అత్తయ్య ఇంట్లో ఒక రాజకుమారిలా కాలం గడిపాను. అత్తయ్యకు నేనంటే ఎంతో మోజుకావడం అందుకు కారణం.

అత్తయ్యకు ఆడపిల్లలు లేకపోవడం తాత్కాలికంగా ఒక వరమైంది నాకు. కన్నకూతురి కంటే అబ్బురంగా చూసేది అత్తయ్య నన్ను. అది ఒక విధంగా నాకు చాలా ఆనందం కలిగించింది. నేను లేనివాళ్ల అమ్మాయినని ఎవరూ అనుకోలేదు. హాస్టల్లో చేరడానికి డబ్బు లేక – అత్తయ్య ఇంట్లో నేనుంటున్నానన్న విషయం కనీసం అత్తయ్యకు కూడా తెలియదు.

నా మనస్తత్వానికిది బాగా సరిపడింది.

నాకు దరిద్ర మంటే అసహ్యం. డబ్బు అంటే పిచ్చి ప్రేమ. డబ్బును మంచినీళ్లలా ఖర్చుపెట్టే స్థాయికి ఎదగాలన్నది నా ఆశయం. నా సౌందర్యానికి దాసోహమని ఏ లక్షాధికారి కొడుకైనా నన్ను ప్రేమిస్తాడనీ ప్రేమించి పెళ్లి చేసుకుంటాడనీ నాకు ఆశ కూడా ఉంది. ఆ ఆశ నమ్మకంగా మారే అవకాశం శేషగిరి పరిచయంతో కలిగింది.

శేషగిరి నా వెంట పడుతున్నట్లు నేనెప్పుడో పసిగట్టాను. అయితే ఆ విషయం అతనికి తెలియదు... కానీ అతను నా వెంట పడడం నాకు ఇష్టమే!... ఎందుకంటే అతను నాలా అందంగా ఉంటాడు. మసిలే పద్ధతిని బట్టి అతను చాలా సంపన్నుడని ఇట్టే ఊహించవచ్చు. అయితే అతనంటే నేనిష్టపడడానికి ముఖ్య కారణం అతని కళ్లు. అన్నట్టు చెప్పడం మరిచిపోయాను నేనీ ప్రపంచంలో ప్రేమించేది రెండే రెండింటినన్నాను కదూ! ఒకటి డబ్బు, రెండు – అందమైన కళ్లు.

భగవంతుని సృష్టిలో కంటికి మించి అపూర్వమైనదేదీ మరిలేదని నా దృఢవిశ్వాసం... అయినా అందరి కళ్లూ అందంగా ఉండవు. కానీ మనిషి అందం చాలావరకూ కళ్లలోనే ఉన్నదని నిర్వివాదాంశం. నేనే మనిషినయినా కళ్లు మాత్రం చూసి అంచనా వేస్తాను. మనిషి భావాలు కళ్లలో ప్రతిఫలిస్తాయి గదా!




చెడ్డవాడి కళ్లు చెడ్డచూపులు చూస్తాయి. చెడుచూపులు కంటి అందాన్ని పాడుచేస్తాయి. అందమైన కళ్లుంటే దుర్మార్గుడు కాలేడన్నది నా సిద్ధాంతం. అందమైన కళ్లున్నవారు ఏ తప్పు చేసినా నేను సహిస్తాను. అందుకే నా మూడో తమ్ముడూ, రెండో చెల్లెలూ ఎన్నడూ తప్పు చేసినట్లు అనిపించదు నాకు. నాన్నగారు కానీ అత్తయ్యగానీ తప్పు చేస్తారనిపించదు నాకు. అందమైన కళ్లున్న వాళ్లను ప్రేమిస్తాను నేను.

*మరి శేషగిరివి అందమైన కళ్లు!*

ఎంత అందమో మాటల్లో వివరించలేనంత అందమైన కళ్లు!

సంపన్నుడైన శేషగిరికి అందమైన కళ్లున్నాయి. ఇంత కంటే జీవితంలో కోరుకోవలసినదేముంది నాకు? ఆ శేషగిరి నా పరిచయాన్ని అభిలషించగానే – నేను వెంటనే అందకుండా ఒక క్రమపద్ధతిలో అతనితో స్నేహం పెంచసాగేను. మా స్నేహం నెమ్మది నెమ్మదిగా ప్రేమగా మారసాగింది.

నేను క్లాసులు ఎగవేసి శేషగిరితో సినిమాలకు వెళ్లాను. స్నేహితురాలింటికి అని అత్తయ్యకు అబద్ధం చెప్పి అతన్ని పార్కులో కలుసుకున్నాను. అతన్ని హద్దుల్లో ఉంచడానికి నేను ప్రత్యేకంగా ఏమీ అవస్థ పడనవసరం లేకపోయింది. శేషగిరి చాలా బుద్ధిమంతుడిలా ప్రవర్తించేవాడు. మరి అతనివి అందమైన కళ్లు. అతని ప్రవర్తన అందంగా ఉండక మరెలా ఉంటుంది?

శేషగిరి నాకోసం డబ్బు మంచినీళ్లలా ఖర్చు పెట్టేవాడు.

అతనలా ఖర్చుపెడుతూంటే నాకు చాలా ఆనందంగా ఉండేది. నాకోసం ఖర్చు పెడుతున్నాడన్న ఆనందం కంటే

## ఎందరికో మహానుభావులు!

ఇతివృత్తం ఒకటే! ఒక పాత్రకో, ఒక సన్నివేశానికో ప్రాధాన్యమిస్తే అది కథ. ఎక్కువ పాత్రలకూ, ఎక్కువ సన్నివేశాలకూ అవకాశమిస్తే అది నవల. సమర్థుడైన రచయిత ఏ కథనైనా నవలగా మలచి ఒప్పించొచ్చు. ఏ నవలనైనా కథగా కుదించి అలరించొచ్చు. కథల ప్రచురణకున్నంత వీలు, నవలలకు లేకపోవడంవల్ల – సాధారణంగా కథారూపాన్ని ధరించే ఇతివృత్తాలే ఎక్కువ. అలాంటి కథల్ని విస్తృతించి నవలలుగా రూపొందించాలన్న తపన రచయితలకుంటుంది. కానీ ప్రచురితమైన కథల్నించి పుట్టిన నవలల్ని ప్రచురించే ఆసక్తి, ప్రచురణసంస్థలకి ఉండడం అరుదు.

1977 నాటికి మా కథలు వివిధ సాంఘిక, క్రైమ్, బాలల పత్రికల్లో తరచుగా వస్తున్నాయి. నవలలు కూడా అంత తరచుగానూ వ్రాయాలన్న ఉత్సాహముండేది. అడపాతడపా సాంఘిక పత్రికల్లోనూ, క్రమం తప్పకుండా అపరాధపరిశోధన (అపన) మాసపత్రికలోనూ వస్తున్నప్పటికీ – నేరుగా పుస్తకరూపంలో వేసే ప్రచురణసంస్థల ఆదరణ కూడా మాకు లభిస్తే బాగుణ్ణనిపించేది. కానీ – ఎంతోకొంత పేరు ప్రతిష్ఠలు లేనిదే, పత్రికలకి పంపినట్లుగా ప్రచురణసంస్థలకి రచనలు పంపలేమని తటపటాయించాం. ఉద్యోగరీత్యా ఒరిస్సాలో ఉండిపోవడంవల్ల, మా పేరుకి ప్రాచుర్యమున్నదో లేదో మాకు తెలియదు. అలాంటి పరిస్థితుల్లో ఎమెస్కోవంటి ప్రముఖ ప్రచురణ సంస్థ, మానుంచి నవల కోరుతూ ఉత్తరం వ్రాయడం మాకిచ్చిన ప్రేరణ మరువలేనిది. అలా వ్రాసిన 'కర్మభూమి' (ఆగస్ట్ 1977) ప్రచురణ సంస్థల ద్వారా వచ్చిన మా తొలి సాంఘిక నవల.

1980లో అదే సంస్థ మమ్మల్ని మరో నవల అడిగినప్పుడు, నవలగా విస్తృతం చెయ్యదగిన కథల గురించిన ప్రస్తావన వచ్చింది. వారు వెంటనే సానుకూలంగా స్పందించడం ఆశ్చర్యం! ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురితమైన 'సర్పదష్ట' (2-10-1970), 'అస్పృశ్య నయనాలు' (4-2-1977) వారికి పంపాం. వారు రెండోది ఎంపిక చేసుకుని వెంటనే మాకు తెలియబర్చారు. 1980లో ఫిబ్రవరి 27న ఆ నవలారచనకు శ్రీకారం జరిగింది. పోస్టలు ఖర్చులు ఆదా చెయ్యడంకోసం, అప్పట్లో టైపింగుకి వాడే పలుచటి ఉల్లిపొర కాగితాలని వ్రాతప్రతికి వాడడం ఈ నవలతోనే మొదలుపెట్టాం (అప్పట్నించీ అన్ని రచనలకూ ఆ కాగితాలనే వాడడం రివాజయింది మాకు). మధ్యమధ్య కొన్ని రోజులు అవాంతరాలు వచ్చినా, మార్చి, 9 కల్లా నవల వ్రాయడం పూర్తయింది. 10వ తేదీన వారికి పోస్టయింది. అది వారికి ఎప్పుడందిందో తెలియదు. వారు రోజుకి ఎన్ని నవలలు చదువుతారో, ఎంత వేగంగా చదువుతారో తెలియదు. కానీ ప్రచురణకు స్వీకరించినట్లు ఎమెస్కో నుంచి మార్చి 17కల్లా కార్డు అందేసింది మాకు. 1980 జూన్‌లో 'అస్పృశ్య నయనాలు' నవల విడుదలైంది.

ఈ అనుభవంతో, ఏ కథాంశాన్నైనా నవలగా మలచడంలో ఏం పట్టు దొరికిందో ఏమో మరి – ఆ తర్వాత నుంచి ప్రచురణసంస్థలు మానుంచి కోరే నవలల కోసం ప్రచురితమైన పాతకథలవైపు చూడాల్సిన అవసరం రాలేదు. మా సంగతేమిటని అడిగే కొత్త కథాంశాల దృష్ట్యా – 'సర్పదష్ట' కథకు నవలా రూపం లభించలేదు.

రచయితల సాహితీప్రస్థానంలో ఎందరో మహానుభావులు. అలా ఎమెస్కో వారు ఎందరికో మహానుభావులు!

– వసుంధర

– అతనికి డబ్బంటే లెక్కలేదన్న విషయమే నాకెక్కువ ఆనందం కలిగించేది. అందువల్లనే నా అలవాట్లన్నీ అతని దగ్గర చాలా ఖరీదైనవిగా ఉండేవి.

ఐస్‌క్రీమ్ తప్ప తినేదాన్ని కాదు. కూల్‌డ్రింక్ తప్ప తాగే దాన్ని కాదు. టాక్సీలో తప్ప ఎక్కేదాన్ని కాదు.

పిల్లి కళ్లు మూసుకుని పాలు త్రాగినంత మాత్రాన ఇత రులకు కనబడకుండా పోదు. మా పరిచయాన్ని రహస్యంగా ఉంచడానికి మేము చేసిన ప్రయత్నాల విలువ అంతంత మాత్రమే అయింది.

ఒక రోజు అత్తయ్య నన్ను ప్రేమగా పక్క గదిలోకి పిలిచి, అక్కడ ముఖం వాచేలా నానా చివాట్లూ పెట్టింది. అంత

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# ఉత్తర రచన




31 ఆగస్టు చాలా దుర్దినం. రమణగారు లేకపోవటం అనే మాట ఇంకా జీర్ణం కాలేదు. ఇప్పుడు బాపుగారు కూడా ఫ్రెండ్ కోసం వెళ్లి పోయారు. అక్షరాలు చదవటం వచ్చిన దగ్గర్నుంచి, ప్రతికల్లో బొమ్మలు వేసేవారు, రాసేవారు వేరు వేరు అని తెలియనప్పటి నుంచి వారిద్దరితో నా పరిచయం. వాళ్లు ఇద్దరుంటారని తెలిశాక, నాకున్న ఇద్దరు బాబాయిలకి, బాపురమణలని కలిపి నేను నలుగురు బాబాయిల్ని కూడగట్టుకున్నాను. వాళ్లని అలా అనుకుంటే ఇప్పటికీ నా కిష్టం. మా తులసి బాబాయి – అంటే రెండో బాబాయి – బాపు బొమ్మలు, రమణగారి రాతల గురించి గంటలు గంటలు నాతో కబుర్లు చెప్పేవాడు. మేం ఇద్దరం 'క' భాషలో, 'గర' భాషలో అప్పుడప్పుడు ఉత్తరాలు గూడా రాసుకునేవాళ్లం.

'ఎప్పుడూ ఇంతే'లో ఆడవాళ్ల మీద జోకులు చూస్తూ నా చిన్నప్పుడు మా పక్కింటి పిన్నిగారు – ఆవిడ సన్నగానే ఉండేవారు – "ఎట్టా తట్టి చస్తాయో ఇట్లాంటి అయిడియాలు" అంటూ పగల బడి నవ్వేవారు (ఆవిడ పక్కా గుంటూరు వనిత). 'అయినా మనం పత్రిక రాగానే ముందుగా ఈ పేజీయే చూస్తాం ఎందుకో' అని దౌటు పడేవారు.

'అదే వాళ్ళ గొప్పతనమండీ' అనేదాన్ని.

ఆ రోజులు, ఆ బొమ్మలు, ఆ రాతలు అన్నీ జ్ఞాపకాలే అయిపోయాయి. రమణగార్ని దూరంనించైనా చూశాను గాని, బాపుగార్ని నేను ఎప్పుడూ చూడలేదు. కానీ వాళ్లిద్దరు కష్టంలో, సుఖంలో నన్ను సేదదీర్చిన నా ఆత్మీయ బాబాయిలు.

(రమణగారూ క్షమించండి, దుష్ట సమాసం, అయినా వాడేశాను).

వారిద్దరికీ నా నివాళులు అర్పిస్తున్నాను.

*– డి. విద్యేశ్వరి (18–9–14 : హైదరాబాదు)*

అత్యంత భక్తితో, గౌరవముతో చేయు రచనాభివందనాలు! ఈ ప్రత్యేక 'రచన' (బాపు) నిజంగా తెలుగు వారందరికీ మృష్టాన్న భోజనమనడంలో లేశమాత్రం సందేహం లేదు. తెలుగు రాతకి–గీతకి, తెలుగు అమ్మాయిలకి, బొమ్మాయిలకి, బుడుగులకి, తెలుగు రాధాగోపాళం – వీరందరికీ బాపుగారు రేఖా రూపమిచ్చి తెలుగు వారి ఇళ్లలో, లోగిళ్లలో, మదిలో, హృదిలో శాశ్వతత్వాన్నిచ్చారు. అలాంటి బాపు గారికి నివాళిగా ఈ ప్రత్యేక రచన నిజంగా ఒక epic. ప్రతి తెలుగువాడు కొని, బైండు చేసి, దాచుకోవాల్సిన సంచిక.

శాయిజీ మీరు నిజంగా చేస్తున్న ఇలాంటి సాహితీసేవ ఒక అదృష్టం. జన్మ ధన్యం చేసుకోగల ఒక సదవకాశం. ఒకసారి యండమూరిగారు మీ గురించి రాస్తూ – "డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌లో మంచి ఉద్యోగాన్ని వదులుకుని, ఇలాంటి రిస్క్‌తో కూడిన సాహితీసేవ చేయడం శాయిగారి ధైర్యానికి మచ్చుతునక. ఆయన సాహిత్యాభిలాష అభినందనీయం!" అని అన్నారు. అది అక్షర సత్యం! *'నిధి చాలా సుఖమా రాముని సన్నిధి చాలా సుఖమా?'* అని త్యాగరాజు వారు అన్నట్లు కాసులు కురిపించే మిడిమేలపు దొరల వంటి ఉద్యోగాన్ని వదలుకుని, మానసికానందాన్నిచ్చే ఈ సాహితీసేవ చేయడం నిజంగా చాలా అదృష్టం, పూర్వజన్మ సుకృతం.

ఈ ఉత్తరం మిమ్మల్ని పొగిడి, Letters to the Editor Columnలో చూసుకోవాలన్న దురాశ కాదు. మాలాంటి సాహితీ ప్రియులకు ఇలా సాహితీసేవ చేయాలని ఉంటుంది. కాని పరిస్థితులు అనుకూలించకో, ధైర్యం చాలకో, అంత తెలివీ, శ్రద్ధ, ఓపిక కొరవడో బెస్ట్ రీడర్స్‌గా మిగిలిపోతాం. కానీ మీరు చేసి చూపిస్తున్నారు. అందుకు అభినందనగా ఈ ఉత్తరాంజలి.

నిజంగా బాపురమణలు తెలుగు వారి అదృష్టం! బాపు గారి మరణవార్త టివిలో చూసినపుడు ఇంటి పెద్ద పోయి నంత ఏడ్చాను. వారిద్దరూ తెలుగు భాషకి పెద్దలు. తెలుగు వారి ఉనికికి చిరునామాలు. తెలుగు లోగిళ్లలో కొన్ని దశాబ్దాల క్రితం ఉన్న ఉమ్మడి సంసారాలు, ఆ అనుబంధాలు, చిన్న చిన్న రాగద్వేషాలు, చూపించే అనుబంధాలు – వీటిని బొమ్మలుగా, కథలుగా రాధాగోపాళం, బుడుగు, బామ్మ, పక్కింటి పిన్నిగారు, బుడుగు బాబాయి, రెండు జళ్ల సీతలు – వీరందర్నీ మన కందించి మన మనుగడని చాటిన మహానుభావులు.

అద్భుతమైన చిత్రీకరణతో, సహజత్వంతో, ఆడంబరాలు, అధిక దుర్వయం లేకుండా, నిండైన తెలుగుతనంతో వారిరువురూ మన కందించిన దృశ్యకావ్యాలు ఎన్ని పిహెచ్.డి.,లు చేసినా ఇంకా విషయం మిగిలే ఉంటుంది. వారి గురించి చెప్పడానికి నాకైతే జీవిత కాలం సరిపోదనిపిస్తుంది.

అలాంటి మహానుభావుల స్మృత్యర్థం అందించిన విశేష సంచిక నాలాంటి అల్పులకి ఎంత గుండె నిండే సంతోషాన్నిస్తుందో చెప్పలేను. ఈ సంచికను ఇంతందంగా తీర్చిదిద్దడానికి మాకు సహకరించిన ప్రతి మహానుభావునికి వేన వేల వందనాలు.

ఎందరో, ఎందరో మహానుభావులు... అందరికీ... వందనాలు...

*– దంటు జగదీశ్వరి (13-11-14 : కాకినాడ)*

నవంబరు 2014 సంచిక చదివగానే కడుపు నిండిపోయింది(?). బాపుగారి ఉత్తరాలు ఇంతకాలం భద్రపరిచిన బాపుగారి హితులకు, స్నేహితులకు ముందుగా నమస్కారాలు. వాటితో ఒక సంచిక – కాదు – మరెన్నో సంచికలు ప్రచురించాలన్న మీ ఆలోచన – కార్యరూపం దాల్చిన ఈ సంచిక. రానున్న ముందు ముందు సంచికల రూపశిల్పి అయిన మీకు మరెన్నో నమస్కారాలు.

నవంబరు సంచికన చివరి పేజీలో (272) మీరు ప్రస్తుతించిన మన ఒకానొక మిత్రుని ప్రశ్నకు కొనసాగింపుగా నా ఈ చిన్న కానుకను స్వీకరించి, మరెందరో బాపుగారి అభిమానులను సంతోషపెట్టగలరని ఆశిస్తున్నాను.

*– జి. హెచ్.వి. ప్రసాద్ (28-11-14 : నెల్లూరు)*

నవంబరు నెల 'రచన' శ్రీ బాపుగారికి అంకితం ఇవ్వడం, ఆయన అపురూపమైన ఉత్తరాలు స్వదస్తూతితో వ్రాసినవి ముద్రించటం చాలా ఆనందించ తగిన విషయం – తెలుగులోకం, ఒక అసాధారణమైన, అపురూపమైన శిల్పిని పోగొట్టుకుంది. ఇది పూడ్చలేనిది.

*– కె. రమణమ్మ (10-12-14 : విశాఖపట్టణం)*

మొత్తానికి ఐదు సంచికలతో (150 రూ.) ఆగస్టు, 2015 'రచన' వచ్చింది. దానిలో బాపుగారి బొమ్మలు, ఉత్తరాలు ప్రచురించడం బావుంది. కాని ఎమెస్కో వారి పుస్తకాల జాబితా అంత పెద్దదిగా వెయ్యడం అనవసరమేమో అనిపిస్తుంది. ఎందుకంటే అవి ఏ పుస్తకాల షాపులోనైనా దొరుకుతాయి.

ఇక ఇందులోని ఆర్టికల్సు అద్భుతం. ముళ్లపూడి శ్రీదేవిగారి 'నెమరేసిన మెమరీస్' చాలా బాగుంది. రమణగారి సహధర్మచారిణికి ఆ మాత్రం కవిత్వం ఉండటంలో ఆశ్చర్యం లేదు. ఆనాటి బాల్య జీవితం చాలా హాయి అనిపిస్తూంది.

అలాగే 'లలిత పిన్ని' కథ ఆనాటి సామాజిక జీవితానికి అద్దం పడుతూంది. మూడు దశాబ్దాల క్రితం ఒక సామాన్య కుటుంబం (ముఖ్యంగా బ్రాహ్మణ – అలా అనకూడదేమో) ఎలా ఉండేదో, ప్రతీ ఏటా పిల్లలు, అత్తగారి ఆరళ్లు, భర్తగారి నిరసనలు, జరుగుబాటులేని ఆర్థిక వ్యవస్థలను తెలియజేశారు శ్రీ నండూరి రామమోహనరావుగారు.

ఇక చివరగా బాపుగారి గీతలు, రమణగారి రాతలు నభూతో నభవిష్యతి అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

ఇప్పుడు వారిద్దరు కూర్చుని దీపావళి 'రచనకి ఏం ఇవ్వాలో అని ఆలోచిస్తూ ఉంటారేమో!

*– కె. రమణమ్మ (17-8-15 : విశాఖపట్టణం)*

ముందుగా మీకు నా క్షమాపణలు. 'రచన' కోసం ఎదురు చూడడం, అందగానే ఆనందంగా చదువుకోవడం తప్ప చందా కాలం పూర్తి అయిన విషయం గమనించలేక పోయాను. పెరుగుతున్న వయసు, బాధ్యతలు కొన్ని విష

యాలు గమనించుకోకుండా చేస్తున్నాయి. మన్నించగలరు.

శ్రీబాపుగారు, శ్రీ రమణగారు తెలుగువారందరికీ ఆత్మీయులు, ఆరాధనీయులు. వారి గురించి మీరిస్తున్న సమాచారం వెలకట్టలేనిది. ఇంతటి సంపదను ఏ ప్రతిఫలం ఆశించకుండా మాకు దోసిళ్లతో పంచిపెడుతున్న మీ వివరణతో మమ్మల్ని మీకు ఋణగ్రస్తుల్ని చేసుకున్నారు. ఇది తీర్చగలిగిన ఋణం కాదు. అందుకే 'అప్పారావు' గొంతు ఎరువు తెచ్చుకుని మీ ఋణం జన్మలో తీర్చుకోలేనని మనవి చేసుకుంటున్నాను.

మీరిలాగే పది కాలాలు మాకింత విలువైన పత్రికని అందించాలని, అందుకు సరిపడా ఆయురారోగ్య, ఐశ్వర్యాలు ఆ శాయినాథుడు మీకు ప్రసాదించాలని కోరుకుంటూ... వేడుకుంటూ...

*– జి.ఎ. మంగాదేవి (18–8–15 : హైదరాబాదు)*

నా కథ 'పితృదేవోభవ'కు 'కథాపీఠం' గౌరవం కల్పించిన మీకు, రెండు మాటల్లో కథ సారాంశాన్ని తెల్పిన 'వసుంధర'కు నా ధన్యవాదాలు.

'కథాపీఠం' పురస్కారం బీనాదేవిగారి నుంచి లభించటం నా కథకు గజారోహణమే!

అమ్మా నాదొక విన్నపం –

నగలు చూస్తే ఆడమనసు ఆనందిస్తుందం టారు. కానీ మీరు పేనిన ముత్యాల హారం చూడగానే గుండె పట్టేసింది. మాకోసం ముత్యాలహారాలు కాకుండా అక్షరమాలలు అల్లరూ...

మీ రచనల ద్వారా లోకాన్ని తెలుసుకున్న ...

*– డి. విద్యేశ్వరి (10–9–15 : హైదరాబాదు)*

శాయిగారి మనసులో బాపు మరణం 'చెరగని ముద్ర వేసింది' అనడానికి ఎన్నో తార్కాణాలు ఉన్నాయి.

అన్నిటికీ శిఖరాయమానమైనది 'రచన' సెప్టెంబరు, 2015 ముఖచిత్రం. బాపు బొమ్మ కాదండోయ్! ఎడం పక్క పైభాగం మరోసారి చూడండి.

రెండోది – ఐదో పేజీలో *'ఇట్టే సంవత్సరం గడిచిపోయింది!!!'* అనడం!

*– పాలెపు బుచ్చిరాజు (8–9–15 : వడోదరా)*

'ఉత్తరరచన' ప్రారంభించినందుకూ, 2014లొ వ్రాసినవి ప్రచురించినందుకూ, మిగతా పత్రికలకు భిన్నంగా ఆఖరు పేజీలో ప్రచురించినందుకూ ధన్యవాదాలు. 2014 ఉత్తరాలు ప్రచురించినందున కాబోలు కవరు పేజీపై సెప్టెంబరు, 2014 అని వేశారు.

*– యగంధర్ (8–9–15 : వక్కలంక)*

*(యుగంధర్ ఆనే పేరులోకి పర'కాయ'ప్రవేశం చేసి మంచి పరిశోధనే చేపట్టి మా తప్పును అందంగా తెలియజెప్పారు. కృతజ్ఞతలు!*

*– సంపాదకుడు)*

'రచన' అందింది. సంతోషం!

అట్టమీద బొమ్మ ఇంకోసారి గమనించండి – పైన ఏముందో!

ఇంత పెద్ద పొరపాటా?

*– జి.యస్.ఆర్.కె. శాస్త్రి (21–9–15 : చెన్నయ్)*

*(నిజంగా చాలా పెద్ద పొరపాటే! ఇలాంటి పొరపాటు జరగడం గత రెండు దశాబ్దాలలో ఇదే తొలిసారి.*

*చందాదారుల కాపీలు సగానికి పైగా ప్యాకింగ్ అయిన మీదట ఈ పొరపాటు గమనించడం జరిగింది. వెంటనే మిగిలిన అన్ని కాపీల మీదా 2015గా మార్కర్ పెన్నుతో సవరించడం జరిగింది.*

*– సంపాదకుడు)*



శ్రీ వెంకటసుబ్బారావు గారికి — బాపు



BAPU
40 Chamiers Road Madras 600 018 Phone 444580

శ్రీ వెంకటసుబ్బారావు గారికి
నమస్కారాలు.

బాపు
21.5.77.

Office 6A Raja Street Eldams Road Madras 600 018 Phone 446848 / 441976

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phone : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020